క్లుప్తంగా

ఉచిత మెగా వైద్య శిబిరం



వర్ని: శ్రీనగర్ గ్రామంలో లయన్స్ క్లబ్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. శిబిరంలో 259 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ శివనాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు



రుద్రూర్: పోతంగల్ మండలం హంగర్గా పారం గ్రామంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తాజా మాజీ సర్పంచ్ ఎజాజ్‌ఖాన్, మాజీ జెడ్పీటీసీ పుప్పాల శంకర్, పోతంగల్ మాజీ సర్పంచ్ దిలీప్ కుమార్, అంబేడ్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన మోర్తాడ్ ఎంపీటీసీ



మోర్తాడ్: మోర్తాడ్ ఎంపీటీసీ సభ్యుడు ఎలాల రాజ్‌పాల్ తన సొంత గూటికి సోమవారం చేరిపోయారు. ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఆయన అనివార్య కారణాల వల్ల బీఆర్ఎస్‌లో చేరారు. రైతుల సమస్యలు, ప్రజలకు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని భావించి తన సొంత పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాజ్‌పాల్‌ను సత్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు, నాయకులు బూత్‌పురం మహిపాల్, గిర్మాజీ గోపి తదితరులు పాల్గొన్నారు.

వీల్ చైర్ వితరణ

ఆర్మూర్‌టౌన్: అనారోగ్యంతో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నడవలేని స్థితిలో ఉన్న భూమేశ్వర్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో రూ.12 వేల విలువ చేసే వీల్ చైర్‌ను అందజేశారు. వీల్‌చైర్‌ను పట్టణంలోని చేనేత కాలనీలో వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పట్వారి గోపి కృష్ణ మాట్లాడుతూ మా వంతుగా రోటరి సేవలు ఎప్పుడు ఉంటాయన్నారు. దాత, అధ్యాపకుడు వివేకానంద్‌కు భూమేశ్వర్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో వర్షం

ఆర్మూర్‌టౌన్: పట్టణంతో పాటు మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం వరకు ఉక్కపోతతో సతమతమవుతున్న ప్రజలకు ఒక్కసారిగా వర్షం కురవడంతో చల్లదనంతో సేదతీరారు.

మాజీ ఎమ్మెల్యే సతీమణి పరామర్శ



నవీపేట: మండల కేంద్రంలోని రెండు బాధిత కుటుంబాలను మాజీ ఎమెల్యే షకీల్ సతీమణి అయేషా సోమవారం పరామర్శించారు. ఇటీవల గుండెపోటులతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు లావణ్య కుటుంబ సభ్యులను పరమర్శించి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి భర్త రాజశేఖర్‌కు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బీఆర్ఎస్ నాయకురాలు అంజలి అత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరమర్శించి, ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ నేతలు నర్సింగ్‌రావ్, తెడ్డు పోశెట్టి, సూరిబాబు, మల్లేష్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు అంబం(ఆర్)లో కుస్తీ పోటీలు

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో హన్మాన్ జయంతి పురస్కరించుకుని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వీడీసీ చైర్మన్ శానం పోశెట్టి తెలిపారు. ప్రతి ఏడాది ఉదయం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం కుస్తీ పోటీలు జరుపుతామన్నారు. పోటీలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న మల్లయోధులు రావాల్సిందిగా కోరారు.

నెరవేరని స్వచ్ఛభారత్ లక్ష్యం

- నిరుపయోగంగా డీఆర్‌సీ
- దృష్టి సారించని అధికారులు



దంపింగ్‌యార్డులో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలిపోతున్న చెత్త



వృథాగా ఉన్న డీఆర్‌సీ

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో 'స్వచ్ఛభారత్' ఉద్దేశం నెరవేరడం లేదు. ఆర్మూర్ మున్సిపల్ కొటార్మూర్‌లో పరిధిలోని జాతీయ రహదారి పక్కన డంపింగ్‌యార్డులో పొడి వ్యర్థ వనరుల సేకరణ కేంద్రం(డీఆర్‌సీ), తడిచెత్తతో ఎరువు తయారీ కేంద్రాన్ని నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉన్నా అధికారులు మాత్రం వాటిని వినియోగంలోకి తేవాలన్న ఆలోచన చేయడం లేదు. డీఆర్‌సీ సెంటర్ నిర్మాణానికి పలు విడతలుగా నిధులు ఖర్చు చేశారు. చెత్త నుంచి సంపద సృష్టించాలన్న లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టుతో అధికారులు, గుత్తేదారులు లాభపడ్డారే తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. ఈ నిర్మాణాలు ప్రస్తుతం నిరుపయోగంగా మిగిలిపోయి ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గతంలో కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తానని చెప్పారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ఆర్మూర్ పరిధిలో మొత్తం 36 వార్డులు ఉన్నాయి. ప్రతిరోజూ 125 మంది కార్మికులు విధులు నిర్వహిస్తారు. సుమారు 30 మెట్రిక్ టన్నుల చెత్త రోజూ బయటకు వస్తుంది. మున్సిపాల్ కార్మికులు రోజూ 10 ట్రాక్టర్లు, 22 ఆటో ట్రాలీల ద్వారా చెత్తను డీఆర్‌సీకి తరలిస్తారు. అయినా పట్టణంలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఘన సంపద ఉత్పాదన కేంద్రం వినియోగంలోని వస్తే మున్సిపల్‌కు ఆదాయం పెరుగుతుంది. మున్సిపల్ కార్మికులు ప్రతిరోజూ సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులో డంప్ చేసి వెళ్లిపోతున్నారు. డంపింగ్ యార్డుకు ఎటువంటి రక్షణ లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు డీఆర్ఎస్‌లోకి చొరబడి చెత్తకు నిప్పు అంటించి వెళ్తున్నారు. దీంతో జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డీఆర్‌సీని వినియోగంలో తీసుకువస్తే మున్సిపల్‌కు ఆదాయం పెరుగుతుందని అంటున్నారు.

> **తడి, పొడి చెత్తను వేరు చేస్తాం**
>
> డీఆర్‌సీని త్వరలోనే అందుబాటులోని తీసుకువచ్చి తడి, పొడి చెత్తను వేరు చేసే విధంగా చూస్తాం. లేదంటే మున్సిపల్‌లో కౌన్సిల్ సమావేశంలో డీఆర్‌సీని ఏజెన్సీకి ఇవ్వాలా వద్దా అనేది ఆలోచిస్తాం. లేదా మున్సిపల్ కార్మికులతోనే తడి పొడి చెత్తను వేరుచేసే విధంగా చర్యలు తీసుకొని సేంద్రీయ ఎరువులను తయారు చేసి మున్సిపల్‌కు ఆదాయం పెంచుతాం.
>
> – రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్: మే డే వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను అంకాపూర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ (శ్రామిక స్పందన)రాష్ట్ర అధ్యక్షుడు శుద్ధపల్లి సుధాకర్, నేతలు తుర్పాటి శ్రీనివాస్, బొట్ల రాజు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పైడి రాకేష్‌రెడ్డి

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

మాక్లూర్: కల్లెడిలో సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గాండ్ల తేలికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రళయ్‌తేజ్ ఆధ్వర్యంలో తేలికుల సంఘం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని ఆహ్వానించి ఆవిష్కరింపజేశారు. నాయకుడు కమలాకర్, సాంబయ్య, శ్రీధర్, ప్రభాకర్, ప్రణయ్‌కాంత్ పాల్గొన్నారు.

పరామర్శ

మాక్లూర్: కల్లెడి గ్రామానికి చెందిన బి రాంమోహన్‌రావు కుటుంబాన్ని సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పరామర్శించారు. గత నెలలో రాంమోహన్‌రావు కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట బీజేవైఎం మండల అధ్యక్షుడు గంగొల్ల ప్రళయ్‌తేజ్, బూత్ అధ్యక్షుడు మీరా అనీల్, తదితరులున్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ 61, 62 బూత్‌లలో బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు యమాద్రి భాస్కర్, కర్తం కష్ణ, యెలిగేటి విట్టల్, వంగ వివేకానంద, వేముల లింగోజీ, మామిడి సుదర్శన్, నాయిని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రహదారులు కాషాయమయం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాలన్నీ కాషాయమయమయ్యాయి. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా వీరహనుమాన్ విజయయాత్రలో భాగంగా వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. మామిడిపల్లిలో హనుమాన్ కమాన్ నుంచి కొత్తబస్టాండ్ మీదుగా శివాజీ చౌక్ వరకు ర్యాలీ కొనసాగనుంది. ఈ ర్యాలీలో హిందూ బంధువులు, ఆంజనేయ స్వాములు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవమైంది

రెంజల్(బోధన్): సమాజంలో గౌరవం, మర్యాద ఉపాధ్యాయ వృత్తికే లభిస్తాయని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పదవీ విరమణ పొందినా ప్రజలు సార్ అనే మర్యాదతో గుర్తిస్తారని అన్నారు. తాడ్‌బిలోలి హైస్కూల్‌లో హిందీ పండిత్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన రాష్ట్ర పీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడు రాజేంద్రసింగ్‌కు సోమవారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడితో పాటు జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్, ఎంఈవో గణేశ్‌రావ్‌లు మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు జిల్లా పీఆర్‌టీయూ అండగా ఉంటుందని వివరించారు.



సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

రాజేంద్రసింగ్ దంపతులను సన్మానించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగంగౌడ్, సాయరెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్‌రావ్, గంగాధర్, కిషోర్, ఎంపీటీసీ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణం



బోధన్‌రూరల్: చిన్న మావంది(మావంది కుర్దు) గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరప్ప కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి బీరప్ప పండగ నిర్వహించడం గ్రామ ఆనావాయితీగా కొనసాగుతుంది. సోమవారం బీరప్ప కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బీరప్ప కల్యాణం జరిపించారు. మావంది కుర్దు కురుమ సంఘం అధ్యక్షుడు మారుతి, బోధన్ పట్టణ, మండల అధ్యక్షులు వీరయ్య, మేడి రవి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబంలో శ్రీరామ మహామంత్ర పారాయణం

రుద్రూర్: అంబం (ఆర్) గ్రామంలో 24 గంటల పాటు కొనసాగే శ్రీరామ విజయ తారక మహామంత్ర పారాయణం సోమవారం ఉదయం హన్మాన్

ఆధ్యాత్మికం..

ఆలయం వద్ద ప్రారంభించారు. తారక మంత్ర జపం నిర్విరామంగా మంగళవారం ఉదయం వరకు 24 గంటలు కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



జయంతి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

నందిపేట్(ఆర్మూర్): భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదించి వారిలో భయాలను తొలగించే అభయ ప్రదాతగా ఆంజనేయ స్వామిని కొలుస్తారు. ప్రతియేటా చైత్ర పౌర్ణమి రోజున ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ రోజుల్లో ఆంజనేయ స్వామిని పూజించడం వల్ల స్వామివారి అనుగ్రహం సంవత్సరం పాటు ముందడుగుతో విజయం వరిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఇందుకోసం మంగళవారం హనుమాన్ జయంతిని పురష్కరించుకుని నందిపేట మండలంలో పలు గ్రామాలలో స్వామి వారి ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించడానికి ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేశారు. నందిపేటలోని రాజనగర్‌లో, విద్యుత్తు సబ్‌స్టేషన్ ఆవరణలో గల దొండ పెరమాండ్ల ఆలయాలతో పాటు గ్రామాలలో కొలువు దీరిన ఆంజనేయస్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్నారు.

బాల్కొండ పరిధిలో..

బాల్కొండ:బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని హనుమాన్ ఆలయాలు ముస్తాబయ్యాయి. మినుగురు గొలిపే లైట్లను వేసి ఆలయాలను అలంకరించారు. ఆలయాల వద్ద యజ్ఞశాలలను ఏర్పాటు చేశారు. ఆలయా ప్రాంగణాల్లో అన్నదానాలు నిర్వహించటానికి సిద్ధం చేశారు.

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

ఆర్మూర్‌టౌన్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆలూర్ వాగు గడ్డ ఆంజనేయ స్వామి ఆలయంలో అంజన్న స్వాముల సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, సింధూర అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా మాలధారణ చేస్తున్నామని, ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ దీక్ష స్వీకరించి మాలధారణ చేస్తామని, దీక్షలో భాగంగా అంజన్న స్వాములు 108 రోజుల దీక్ష కొనసాగిస్తామని పేర్కొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మోర్తాడ్/బాల్కొండ/వేల్పూర్ : నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు అనంతరం నిర్వహించే ఎన్నికల ప్రచార సభలో పాల్గొనడానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తుండటంతో ఈ సభకు ఏర్గట్ల, బాల్కొండ, ముప్కాల్, మెండోరా, వేల్పూర్ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. జీవన్ రెడ్డి గెలుపునకు సమిష్టిగా కృషి చేస్తామని కార్యకర్తలు పేర్కొన్నారు.



సభకు బయలుదేరి వెళ్తున్న ఏర్గట్ల కాంగ్రెస్ శ్రేణులు



ముప్కాల్ మండలం రెంజర్ల నుంచి ..



వేల్పూర్ మండలం నుంచి..

దేవి విగ్రహ ప్రతిష్ఠాపన



వర్ని(మోస్రా): గోవూరులో నూతనంగా నిర్మించిన మరియమ్మ ఆలయంలో దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చందూర్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ విజయభాస్కర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ధ్వజస్తంభం..



మాక్లూర్: కొత్తపల్లి గ్రామంలో సోమవారం వీడీసీ ఆధ్వర్యంలో హన్మాన్ ఆలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణాల మధ్య ఆలయం ఎదుట ప్రతిష్ఠించారు. మాజీ సర్పంచ్ వేములపల్లి సుబ్బారావు, డీలర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్

- ఎంపీ ధర్మపురి అర్వింద్



తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న అర్వింద్

నందిపేట్(ఆర్మూర్): మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. సోమవారం కుద్వాన్‌పూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా గ్రామ పెద్దచెరువు కింద వడగళ్ల వానకు నేలకొరిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రైతులకు పండించడం కంటే పంటలను అమ్ముకోవడం ఎంతో కష్టంగా ఉందన్నారు. వ్యవసాయ రంగం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని, అకాల వర్షాల పడుతున్నప్పుడు ముందస్తు చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పనికిమాలిన రాజకీయం చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేవని, క్వింటాలుకు 5 కిలోల కడ్తాతో పాటు హమాలి చార్జీలు వసూలు చేసూ రైతులను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. కేంద్రం కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించి కమీషన్ ఇస్తుందన్నారు. కమీషన్ పైసలు దోచుకోవడానికి అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు పోటీపడుతున్నాయన్నారు. తెలంగాణలో బీజేపీ ఒక్కసారి అధికారంలో వస్తే రైతుల కష్టాలు దూరం చేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, అసెంబ్లీ కనీనర్ పాలెంరాజు, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా నాయకులు అరుట్ల రమేష్, మారంపల్లి గంగాధర్, సురేష్ పాల్గొన్నారు.

ఎరువులను పీవోఎస్ ద్వారానే విక్రయించాలి



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారి

బాల్కొండ: రైతులకు ఎరువులను పీవోఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సూచించారు. సోమవారం బాల్కొండ మండలం జలాల్‌పూర్‌లో ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రికార్డులను అప్‌డేట్‌గా ఉంచాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇత్వార్‌పేట్‌లో నువ్వు పంటను పరిశీలించి రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్కొండ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఏ మల్లయ్య, ఏఈవో నిహారిక, బాల్కొండ సహకార సంఘం సీఈవో మొహద్ పాషా పాల్గొన్నారు.

'ప్రజలు కర్రుకాల్చి వాత పెడతారు'



మాట్లాడుతున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది.. వాళ్లిచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం అంక్సాపూర్, పడగల్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అరవింద్ గత ఎన్నికల్లో పసుపు బోర్డు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు ఉద్యోగాలు, నియోజకవర్గానికి లక్ష ఇళ్లు కడుతా అన్నారు. హామీలు అమలయ్యాయా ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అనేక అలవి కానీ హామీలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి ఏనాడు మన మంచి చేయలేదని చెప్పారు. బాజిరెడ్డికి 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది..ఎప్పుడు ప్రజల మధ్య ఉంటాడు..మీ మంచీచెడుకూ ముందు ఉంటాడు.. హామీల అమలు కోసం బాజిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

విప్లవ నేత లెనిన్‌కు ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: రష్యన్ రివల్యూషనరీ నేత, రాజకీయవేత్త వ్లాదిమిర్ లెనిన్ జయంతిని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లాలో పలు చోట్ల సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దోపిడీలేని సమాజాన్ని స్థాపించడానికి లెనిన్ కృషి చేశారని, కార్మికుల సమస్యలపై పోరాడి, వారి హక్కుల కోసం ఉద్యమించాడని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.



బోధన్‌లో నివాళులర్పిస్తున్న ప్రజాపంథా నేతలు

ఎంపీ అర్వింద్ గెలుపే లక్ష్యం

ఆర్మూర్‌టౌన్: మాదిగల భవిష్యత్తు బాగుపడాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కీలక దశకు వచ్చిందని, బీజేపీ పార్టీ వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తోందని, మాదిగలందరూ బీజేపీకి మద్దతుగా నిలబడాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు మాదిగ అన్నారు. మామిడిపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి అని నినాదాలు చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలను అణచివేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండించారు. నాయకులు శ్యామ్ మాదిగ, నాగం శ్రీనివాస్ , నాగం ప్రదీప్ ఉన్నారు.

'పోచారంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం'



వర్ని: బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 12 వేల బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించిన ఘనత పోచారానికే దక్కిందని చెప్పారు. నిజాయతీకి నిదర్శనంగా ఉన్న శ్రీనివాస్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోమని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గోపాల్, వర్ని సొసైటీ చైర్మన్ సాయిబాబా, కో-ఆప్షన్ సభ్యుడు కరీం, మాజీ సర్పంచ్ రాజు, శ్రీహరి పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	హ్యాపీడేస్ – 01.30 పారిజాతపర్వం – 4.50, లవ్ యూ శంకర్ – 7.45, మార్కెట్ మహాలక్ష్మి – 10.25
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ (తెలుగు) – 12.00, 3.00, 06.00, 9.00
స్క్రీన్-3 –	ది ఫ్యామిలీ స్టార్ –12.10, 6.40 గీతాంజలి మళ్లీ వచ్చింది – 3.25, టినెంట్ (తెలుగు)– 10.05
స్క్రీన్-4 –	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)– 12.45, 3.45, 6.45, 9.54